www.siridaily.com

RNI TG TEL/ 26/A0381

# సిరి

People's Voice వార్తపత్రిక

మంగళవారం
24-03-2026

సంపుటి (Volume) : 2
సంచిక (Issue) 93

MEDAK, SANGAREDDY, SIDDIPET

పేజీలు : 10

తెల్లాపూర్ మేళ్లచెరువు..

## వరద కాలువ కబ్జాపై కదిలిన యంత్రాంగం

మెదక్ ఎంపీ రఘునందన్ రావు ఆరా

- ఉమ్మడి సర్వేకు శ్రీకారం
- కబ్జా ప్రాంతాల్లో ప్రత్యక్ష పరిశీలన
- ఎన్జీటీ నిబంధనల ప్రకారం హద్దుల ఫిక్సింగ్

2







సిరి

తెల్లాపూర్‌లో వరద కాలువ కబ్జా!











# దడ పుట్టిస్తున్న అక్రమ క్వారీలు!

### కంకర క్వారీల బీభత్సం.. చిన్నారుల కళ్ళల్లో భయం

- గర్భిణీలకు ముప్పుగా మారిన భీకర బ్లాస్టింగ్స్
- పేలుళ్లతో నిద్రలేని రాత్రులు
- బీటలువారుతున్న ఇండ్లు..భయాందోళనలో ప్రజలు
- కంకర క్రషర్ దందా వెనక రాజకీయ నాయకుల అండ
- నియమాలకు మంగళం.. ప్రకృతి నాశనం
- దండోరాతో కదిలిన గ్రామం.... క్వారీల రద్దు చేయాలంటూ డిమాండ్
- ప్రజాభిప్రాయ సేకరణకు వ్యతిరేకంగా గ్రామస్తుల నిరసన
- కలెక్టర్ స్పందించకుంటే ఉద్యమిస్తామంటున్న గ్రామస్తులు

3

సంగారెడ్డి జిల్లా జిన్నారం మండలం మాదారం గ్రామ సమీపంలోని సర్వే నంబర్ 210 లో గల 27.50 హెక్టార్లలో చేపట్టుతున్న కంకర క్వారీలను రద్దు చేయాలని మాదారం గ్రామస్తులు రోడెక్కారు. మాదారం చుట్టుపక్కల గ్రామాల్లో ప్రజలను దడ పుట్టిస్తూ, నడుస్తున్న కంకర క్వారీలపై గ్రామస్తులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పర్యావరణానికి నష్టం కలిగిస్తున్న క్వారీలను వెంటనే రద్దు చేయాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు. మూడు రోజులుగా కొనసాగుతున్న నిరసన కార్యక్రమాలతో పాటు గ్రామస్తులు దండోరా వాయిస్తూ గ్రామంలో తిరుగుతూ అక్రమంగా ఏర్పాటు చేస్తున్న క్వారీలను రద్దు చేయాలని ప్రచారం చేస్తున్నారు. వ్యవసాయ భూములు నాశనం అవుతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. భూగర్భ జలాలు తగ్గిపోతున్నాయని తెలిపారు. కంకర క్వారీల వల్ల అక్రమంగా పేలుళ్లు నిర్వహించడం వల్ల, ఇళ్లకు పగుళ్లు వస్తున్నాయని పలుమార్లు అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకునే నాథుడే కరువయ్యాడని మాదారం చుట్టుపక్కల గ్రామస్తులు లబోదిబోమంటున్నారు. ప్రజల ప్రాణాలకు ముప్పు కలిగించే కార్యకలాపాలను వెంటనే ఆపాలని గ్రామస్తులంతా హెచ్చరించారు. ఇప్పటికే భీకర బ్లాస్టింగ్ తో బాధపడుతున్నామని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

- జిన్నారం, (సిరిన్యూస్)

దేవాలయ భూమిలో..

## డంపింగ్ యార్డు!

6

- ఫంక్షన్ హాల్ నిర్వాహకుల ఇష్టారాజ్యం
- నిజాంపేట మండలం చల్మెడ "మామిడి జ్యోతి" కన్వెన్షన్ హాల్ నిర్వాకం
- అపవిత్రమవుతున్న తిరుమలయ్య స్వామి దేవాలయ భూమి
- గుంతలు తీసి మాంసం వ్యర్థాలు, ఇతర వ్యర్థాలు యథేచ్ఛగా పారబోత



రామాయంపేట, మార్చి 23 (సిరి న్యూస్) భక్తికి, పవిత్రతకు నెలవైన దేవాలయ భూములు ఇప్పుడు కొందరి స్వార్థానికి, కక్కుర్తికి బలైపోతున్నాయి. మెదక్ జిల్లా నిజాంపేట మండలం చెల్మెడ గ్రామపంచాయతీ పరిధిలోని రామాయంపేటసిద్దిపేట 765డిజి హైవే పక్కన ఉన్న 'మామిడి జ్యోతి కన్వెన్షన్' ఫంక్షన్ హాల్ యాజమాన్యం నిబంధనలను తుంగలో తొక్కుతూ పక్కనే ఉన్న తిరుమలయ్య స్వామి దేవస్థాన భూమిని కలుషితం చేస్తోంది.

అక్రమ నిర్మాణాలపై

## కఠిన చర్యలు!



- కూల్చివేతకు హెచ్చరిక
- కొల్లూరు సర్వే నంబర్ 125లో అక్రమ నిర్మాణాలు బహిరంగం
- అనుమతులు లేకుండా షెడ్లు, గోడల నిర్మాణం
- నోటీసుల జారీ.. స్పందించకపోతే కూల్చివేత

2



సిరి

అనుమతి లేని నిర్మాణాల జోరు

## జోగిపేట రథోత్సవాలకు సర్వం సిద్ధం



- 11 రోజుల పాటు నిర్వాహణ
- తెలంగాణలోనే అతి పెద్ద రథోత్సవం
- 28న శ్రీ జోగినాథ స్వామి రథోత్సవ ఊరేగింపు
- 31న శివపార్వతుల కళ్యాణ మహోత్సవం
- ఏప్రిల్ 1న రాత్రి 12 గంటలకు లంకాదహనం

4

### తెల్లాపూర్ మేళ్లచెరువు..
# వరద కాలువ కబ్జాపై కదిలిన యంత్రాంగం

- ఉమ్మడి సర్వేకు శ్రీకారం
- కబ్జా ప్రాంతాల్లో ప్రత్యక్ష పరిశీలన
- ఎన్జీటీ నిబంధనల ప్రకారం హద్దుల ఫిక్సింగ్

**మెదక్ ఎంపీ రఘునందన్ రావు ఆరా**



**రామచంద్రపురం, మార్చి 23( సిరి న్యూస్ ):** తెల్లాపూర్ మేళ్లచెరువు వరద కాలువలపై కబ్జాల అంశంపై వెలుగులోకి వచ్చిన కథనం అధికార యంత్రాంగాన్ని కదిలించింది. సమస్య తీవ్రతను గుర్తించిన ఇరిగేషన్, రెవెన్యూ శాఖలు తక్షణమే స్పందించి చర్యలు ప్రారంభించాయి. సోమవారం ఇరిగేషన్, రెవెన్యూ అధికారులు సంయుక్తంగా కబ్జాకు గురైన వరద కాలువ ప్రాంతాలను ప్రత్యక్షంగా పరిశీలించారు. ఉమ్మడి ఇన్స్పెక్షన్ నిర్వహించి, ప్రస్తుత పరిస్థితిపై సమగ్ర అవగాహన సాధించారు.

### కాలువ హద్దుల స్పష్టీకరణకు చర్యలు

త్వరలోనే వరద కాలువ ఇరు ప్రక్కల హద్దులను గుర్తించి ఫిక్స్ చేయనున్నట్లు అధికారులు వెల్లడించారు. మేళ్లచెరువు శిఖరం వరకు పూర్తి స్థాయి సర్వే చేపట్టి కాలువ పరిమితులను ఖచ్చితంగా నిర్ధారిస్తామని తెలిపారు.

### ఎన్జిటి నిబంధనల ప్రకారం అమలు

తహసీల్దార్ వివరణ ఇస్తూ, నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ (ఎన్జిటి) మార్గదర్శకాల ప్రకారం సర్వే నిర్వహించి కాలువ హద్దులను ఖరారు చేస్తామని చెప్పారు. కాలువపై అక్రమంగా ఏర్పాటు చేసిన షీట్స్‌ను వెంటనే తొలగించాలని ఇప్పటికే ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు.

### ఎంపీ రఘునందన్ రావు ఆరా

ఈ వ్యవహారంపై మెదక్ ఎంపీ రఘునందన్ రావు సంబంధిత అధికారులను ఆరా తీసినట్టు సమాచారం. వరద కాలువలు కబ్జాకు గురవుతున్న సమయంలో అధికారులు తీసుకుంటున్న చర్యలపై ఆయన ప్రశ్నించినట్లు తెలిసింది.

### ప్రజల్లో పెరుగుతున్న ఆశలు

ఈ పరిణామాలపై స్థానిక ప్రజలు సానుకూలంగా స్పందిస్తూ, ఈసారి అయినా సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. అధికారులు వేగంగా చర్యలు పూర్తి చేయాలని కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో తాశీల్దార్ సరస్వతి, సర్వేయర్ రాంబాద్రా, ఇరిగేషన్ ఇఇ భీమ్, డిఇ రామస్వామి,ఏఇ సంతోషి, జీపీఓ శంకర్, నర్సింలు పాల్గొన్నారు.








తెల్లాపూర్‌లో వరద కాలువ కబ్జా!

# అక్రమ నిర్మాణాలపై కఠిన చర్యలు!

- కూల్చివేతకు హెచ్చరిక
- కొల్లూరు సర్వే నంబర్ 125లో అక్రమ నిర్మాణాలు బహిరంగం
- అనుమతులు లేకుండా షెడ్లు, గోడల నిర్మాణం
- నోటీసుల జారీ.. స్పందించకపోతే కూల్చివేత




సిరి
అనుమతి లేని నిర్మాణాల జోరు
- కొల్లూరు సర్వే 125లో గుట్టుచప్పుడు కాకుండా పనులు
- మౌనంగా ఉన్న మున్సిపల్ అధికారులు

**రామచంద్రపురం, మార్చి 23 (సిరి న్యూస్):** కొల్లూరు ప్రాంతంలోని సర్వే నంబర్ 125లో అనుమతి లేకుండా భారీ షెడ్లు, గోడలు నిర్మిస్తున్న ఘటన వెలుగులోకి రావడంతో అధికారులు కఠిన చర్యలకు సిద్ధమయ్యారు. మున్సిపల్ అనుమతులు లేకుండానే నిర్మాణాలు కొనసాగుతున్నట్లు అధికారులు గుర్తించా రు. డిప్యూటీ కమిషనర్ జ్యోతి రెడ్డి స్పందిస్తూ, అక్రమ నిర్మాణాలపై ఇప్పటికే సంబంధిత యజమానులకు నోటీసులు జారీ చేసినట్లు తెలిపారు. నోటీసులకు స్పందించని పక్షంలో నిర్మాణాలను కూల్చివేయడం తప్పదని స్పష్టం చేశారు. ఈ ప్రాంతంలో మున్సిపల్ అధికారులు కఠిన పర్యవేక్షణ కొనసాగిస్తున్నారని, భవిష్యత్తులో ఇలాంటి అక్రమ నిర్మాణాలు జరగకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటామని తెలిపారు. అనుమతులు లేకుండా నిర్మాణా లు చేపడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అధికారుల ఈ చర్యలను స్థానికులు స్వాగతిస్తూ, సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని కోరుతున్నారు.



# దడ పుట్టిస్తున్న అక్రమ క్వారీలు!

## కంకర క్వారీల బీభత్సం.. చిన్నారుల కళ్ళల్లో భయం

- గర్భిణీలకు ముప్పుగా మారిన బీకర బ్లాస్టింగ్స్
- పేలుళ్లతో నిద్రలేని రాత్రులు
- బీటలువారుతున్న ఇండ్లు..భయాందోళనలో ప్రజలు
- కంకర క్రషర్ దందా వెనక రాజకీయ నాయకుల అండ
- నియమాలకు మంగళం.. ప్రకృతి నాశనం
- దండోరాతో కదిలిన గ్రామం.... క్వారీల రద్దు చేయాలంటూ డిమాండ్
- ప్రజాభిప్రాయ సేకరణకు వ్యతిరేకంగా గ్రామస్తుల నిరసన
- కలెక్టర్ స్పందించకుంటే ఉద్యమిస్తామంటున్న గ్రామస్తులు

సంగారెడ్డి జిల్లా జిన్నారం మండలం మాదారం గ్రామ సమీపంలోని సర్వే నంబర్ 210 లో గల 27.50 హెక్టార్లలో చేపట్టుతున్న కంకర క్వారీలను రద్దు చేయాలని మాదారం గ్రామస్తులు రోడెక్కారు. మాదారం చుట్టుపక్కల గ్రామాల్లో ప్రజలను దడ పుట్టిస్తూ, నడుస్తున్న కంకర క్వారీలపై గ్రామస్తులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పర్యావరణా నికి నష్టం కలిగిస్తున్న క్వారీలను వెంటనే రద్దు చేయాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు. మూడు రోజులుగా కొనసాగుతున్న నిరసన కార్యక్రమాలతో పాటు గ్రామస్తులు దండోరా వాయిస్తూ గ్రామంలో తిరుగుతూ అక్రమంగా ఏర్పాటు చేస్తున్న క్వారీలను రద్దు చేయాలని ప్రచారం చేస్తున్నారు. వ్యవసాయ భూములు నాశనం అవుతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. భూగర్భ జలాలు తగ్గి పోతున్నాయని తెలిపారు. కంకర క్వారీల వల్ల అక్రమంగా పేలుళ్లు నిర్వహించడం వల్ల, ఇళ్లకు పగుళ్లు వస్తున్నాయని పలుమార్లు అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకునే నాధుడే కరువయ్యా డని మాదారం చుట్టుపక్కల గ్రామస్తులు లబోదిబో మంటున్నారు. ప్రజల ప్రాణాలకు ముప్పు కలిగించే కార్యకలాపాలను వెంటనే ఆపాలని గ్రామస్తు లంతా హెచ్చరించారు. ఇప్పటికే బీకర బ్లాస్టింగ్ తో బాధపడుతున్నామని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.














**జిన్నారం, మార్చి 23(సిరిన్యూస్):** క్రషర్ల వల్ల రోజు భారీ శబ్ద కాలుష్యం పెరుగుతుందని, చిన్న పిల్లలు, గర్భిణీ స్త్రీలకు నానా ఇబ్బందులు ఏర్పడి ఆరోగ్య సమస్యలు వస్తున్నాయని మండిపడుతున్నారు. కొత్తగా మరిన్ని క్రషర్లు ఏర్పాటు చేయడంతో పరిస్థితిని మరింత విషమం చేస్తుందని గ్రామస్తులంతా ఏకతాటిపై వచ్చి దండోరా చేస్తూ ఇల్లు ఇల్లు తిరుగుతూ క్రషర్ల ఏర్పాటు అడుకుంటామని హెచ్చరిస్తున్నారు. జిన్నారం మండలం లోని మాదారం, మంత్రి కుంట, కొర్లకుంట, దువ్వగుంట, జాన్కంపేట్ , కాజిపల్లి, గండిగూడెం, బొమ్మను కుంట, దయారా గ్రామాల్లో నివసించే ప్రజలు నిత్యం కొట్టుమిట్టులాడుతూ బతుకుతున్నామని అంటున్నారు. కంకర క్రషర్లతో ఏ సమస్య ఏర్పడుతుందో అని బిక్కుబిక్కుమంటూ కాలం వెళ్ళదీస్తున్నారు.

### అర్ధరాత్రి టిప్పర్ల మోత..

క్వారీలో టిప్పర్ల మోత రోజురోజుకు పెరిగిపో తుంది.. ఓవర్ లోడ్ తో ఇష్టానుసారంగా తిరుగుతూ భయాందోళనకు గురి చేస్తున్నాయని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేశారు. కానీ అధికారులు మాత్రం ఇటువైపు కన్నెత్తి చూడడం లేదని మండిపడుతున్నారు. ఓవర్ లోడ్లతో రోడ్లన్నీ అస్తవ్యస్తం అవుతున్నా గాని ఒక్క టిప్పర్ ను కూడా సీజ్ చేయని ఈ అధికార యంత్రాంగం ఎందుకు అని ప్రశ్నిస్తున్నారు.

### పత్తా లేని పీసీబీ అధికారులు....

మాదారం తదితర ప్రాంతంలో తీవ్రంగా పెరుగు తున్న కాలుష్యంపై గ్రామస్తులంతా ఏకమై పలుమార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకునే వారు కరువయ్యారంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నిత్యం భారీ వాహనాలు దుమ్మూ, ధూళి, కాలుష్యం కారణంగా అనారోగ్యానికి గురవుతున్నారు. పాఠశాలలు, ఇండ్లు, కిరాణా కోట్లు, రోడ్లపై, చెట్లపై నిత్యం దుమ్ముతో మాదారం చుట్టుపక్కల గ్రామాలు దర్శనమిస్తున్నాయి. మళ్లీ కొత్త క్రషర్లకు అను మతులు ఎలా ఇస్తారని ఇప్పటికే గ్రామంలో ఫ్లెక్సీలు కూడా ఏర్పాటు చేశారు. క్రషర్లకు అనుమతి ఇవ్వొద్దని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వెంటనే జిల్లా కలెక్టర్ స్పందించి జరగబోయే ప్రజాభిప్రాయ సేకరణను రద్దుచేసి గ్రామాలను సురక్షితంగా ఉంచే విధంగా చూడాలని వేడుకుంటున్నారు.



# జోగిపేట రథోత్సవాలకు సర్వం సిద్ధం

- 11 రోజుల పాటు నిర్వాహణ
- తెలంగాణలోనే అతి పెద్ద రథోత్సవం
- 28న శ్రీ జోగినాథ స్వామి రథోత్సవ ఊరేగింపు
- 31న శివపార్వతుల కళ్యాణ మహోత్సవం
- ఏప్రిల్ 1న రాత్రి 12 గంటలకు లంకాదహనం







**అందోలు, మార్చి 23, (సిరి న్యూస్)**ః సంగారెడ్డి జిల్లా జోగిపేటలోని శ్రీ జోగినాథ ఆలయంలోని జోడు లింగాలు ప్రసిద్ధి. ప్రతి సంవత్సరం 11 రోజుల పాటు ఉత్సవాలను నిర్వహించడం ఆనవాయితీ. ఉత్సవాల కోసం ఆలయాన్ని రంగురంగుల విద్యుత్ దీపాలతో అలంకరించారు. చైత్రశుద్ధ పంచమి మార్చి 23 నుంచి ప్రారంభమై స్వామివారి ఉత్సవాలు ఏప్రిల్ 2 వరకు కొనసాగుతాయి. జోగినాథ ఉత్సవాలు రథోత్సవ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. తెలంగాణ జిల్లాలోనే అతిపెద్ద లోహ రథం జోగిపేటలోని శ్రీ జోగినాథ రథం. 20 టన్నుల బరువు 50 అడుగుల ఎత్తులో ఉంటుంది. . ఐదు అంతస్తులతో కూడిన ఈ రథంపై ప్రతి అంతస్తులో దేవతా మూర్తులైన నందీశ్వరుడు, గణపతి, దుర్గామాత, శివలింగం, ఇద్దరి దివ్య సుందరీమణుల పంచలోహ విగ్రహాలను ఏర్పాటు చేశారు. ఈ విగ్రహాలు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయి.

### రోజు వారీగా ఉత్సవ కార్యక్రమాలు

జోగినాథ జాతర ఉత్సవాలు నేటినుంచి ప్రారంభమై వచ్చేనెల ఏప్రిల్ 2 వరకు ఉత్సవాలు కొనసాగనున్నాయి. 23న సోమవారం గణపతి పూజ, గరుడ గంగా స్నానం, 25న బుధవారం రథ శిఖర స్థాపన, 28న శనివారం దశమి రోజున వివిధ రంగుల అలంకరాలతో జోగినాథ స్వామి రథోత్సవ ఊరేగింపు రాత్రి 9 గంటలకు ప్రారంభం కానుంది. 29న ఆదివారం ఎడ్లబండ్ల ఊరేంపు, 30న సోమవారం ఉదయం 5 గంటలకు అగ్నిగుండ ప్రవేశం. 31న మంగళవారం శివ పార్వతుల కళ్యాణోత్సవం, ఏప్రిల్ 1న బుధవారం నాట్య ప్రదర్శన, రాత్రి 11 గంటలకు లంకాదహనం, 2న గురువారం అమ్మవారికి కుంకుమార్చన, మహారుద్రాభిషేకం నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

### 28న రథోత్సవం...ఏప్రిల్ 1న లంకాదహనం

మార్చి 28వ తేదిన లోహ రథ ఊరేగింపును నిర్వహిస్తారు. రంగు రంగుల విద్యుత్ దీపాలతో రథాన్ని అలంకరించి పట్టణ ప్రధాన రహదారిగుండా ఊరేగింపు నిర్వహిస్తారు. క్లాక్‌టవర్ వద్ద నుంచి శ్రీ జోగినాథ ఆలయం వరకు కొనసాగుంది. చుట్టు ప్రక్క ప్రాంతాల నుంచి వేలాది మంది భక్తులు, ప్రజలు పాల్గొనను న్నారు. ఏప్రిల్ 1వ తేదిన హైస్కూల్ గ్రౌండ్‌లో లంకా దహనం కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. సుమారుగా 50 ఫీట్ల పొడవుతో రావణాసురుడి ప్రతిమను తయారు చేసి బాణా సంచాలతో కాల్చడం ఆనవాయితీగా వస్తుంది. ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున్న ప్రజలు పాల్గొంటారు.





# కుంటలపై కబ్జా-పరిశ్రమల దౌర్జన్యం

## నల్లకుంట, బోడకుంట ధ్వంసం.. దౌర్జన్యం చేస్తున్న పరిశ్రమపై చర్యలు తీసుకోవాలి..



**హత్నూర, మార్చి23,(సిరి న్యూస్)** సంగారెడ్డి జిల్లా హత్నూర మండలంలోని చందాపూర్ గ్రామంలో ఉన్న నల్ల కుంట, బోడ కుంట లను ఏరో పరిశ్రమ యజమాన్యులు ధ్వంసం చేశారని మాజీ ఎం పీ టీ సీ ల ఫోరం అధ్యక్షుడు రాజేందర్ సోమవారం మీడియా సమావేశం నిర్వహించారు .రాజేందర్ మాట్లాడుతూ స్థానికంగా ఉన్న ఏరో పరిశ్రమ యజమానులు నల్ల కుంట కట్ట, అలుగులను ధ్వంసం చేసి రోడ్ల నిర్మాణాలు చేపట్టారు. ఈ కుంటలు పలు సంవత్సరాలుగా సాగునీటి అవసరాలకు, భూగర్భ జలాల పెంపుకు కీలకంగా ఉపయోగపడుతున్నాయి. అయితే, ఇటీవల పరిశ్రమల విస్తరణ పేరుతో కుంటల పరిరక్షణకు సంబంధించిన నియమాలను పక్కన పెట్టి కట్టలను కూల్చివేయడం, నీటి ప్రవాహ మార్గాలను మార్చడం వంటి చర్యలు చేపట్టడం ఆందోళన కలిగిస్తుంది. దీంతో కుంటల్లో నీటి నిల్వ సామర్థ్యం తగ్గిపోవడంతో పాటు, భవిష్యత్తులో గ్రామానికి నీటి కొరత ఏర్పడే ప్రమాదం ఉందని స్థానిక రైతులకు పంటపొలాలకు నష్టం జరిగే అవకాశం ఉందని అన్నారు. పర్యావరణానికి హానికరమైన ఈ చర్యలను తక్షణమే ఆపాలని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి కుంటలను పునరుద్ధరించి, అక్రమ నిర్మాణాలను తొలగించాలని కోరారు. లేదంటే పెద్ద ఎత్తున ఆందోళనకు దిగుతామని హెచ్చరిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ డైరెక్టర్ సురేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.









# ఘనపూర్ ఆనకట్ట ఎత్తు పెంచాలి

- రైతులకు నష్టపరిహారం ఇవ్వాలి
- రైతుల పంటలు కాపాడాలి
- నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి

**నర్సాపూర్ మార్చి 23 (సిరి న్యూస్) :** అసెంబ్లీలో సమావేశాలలో భాగంగా సోమవారం అసెంబ్లీలో నర్సాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే వాకిటి సునీత లక్ష్మారెడ్డి రైతుల సమస్యలపై ఘనపూర్ ఆనకట్ట ఎత్తు పెంచాలని ప్రస్తావించారు. సింగూరు ప్రాజెక్ట్ మరమ్మత్తుల జరుగుతున్న దృష్ట ఘనపూర్ ఆయకట్ట మరమ్మత్తుల కోసం నిధులు మంజూరు అయినా రెండు ఏండ్లు గడిచిన ఇప్పటివరకు తట్టెడు మట్టి కూడా తీయలేరని అన్నారు సింగూర్ మరమ్మత్తులు జరుగుతున్నాయి కాబట్టి అలాగే కాంట్రాక్టర్లు పిలిచి ఘనపూర్ ఆనకట్ట మరమ్మత్తులు చేసి ఎత్తు పెంచాలని అన్నారు. ఘనపూర్ ఆయకట్టు పరిధిలో లక్షల ఎకరాలలో వరి పంట సాగు అవుతుంది ప్రస్తుతం ఈ పంటలు చివరి దశలో ఉందని ఈ సమయంలో నీరు కొరత కారణంగా రైతులు నష్టపోతారని ఘనపూర్ ఆనకట్టకు ఎత్తు పెంచుటకు ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని మంజీరా పరిసరాల ప్రాంతాలలో పంటలు ఎక్కువగా మునగడంతో రైతులు నష్టపోతున్నారు మళ్లీ సర్వే చేయించాలని ఆందోల్ నియోజకవర్గం పరిహారం ఇచ్చారు నర్సాపూర్ నియోజకవర్గ ప్రజలకు ఎలాంటి పరిహారం ఇవ్వలేదని అన్నారు క్రాఫ్ట్ హాలిడే కింద రెండు సంవత్సరాలు ఉంది కాబట్టి చిన్న చిన్న కారు రైతులకు నష్టం చేకూరుతుందని ఆ రైతులకు నష్టపరిహారం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.




## యాసంగి సీజన్ ధాన్యం కొనుగోళ్లకు సన్నాహాలు చేయాలి

### జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్

**మెదక్ ప్రతినిధి, మార్చి23 (సిరి న్యూస్) :** జిల్లాలో రబీ సీజన్ ధాన్యం కొనుగోళ్లకు సన్నాహాలు చేయాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా వ్యవసాయ, పౌర సరఫరా, అటవీ, శ్రీ శిశ వికలాంగులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖలు అధికారులందరితో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ జిల్లాలో రబీ సీజన్ కు సంబంధించి ధాన్యం కొనుగోలు ప్రక్రియకు సన్నాహాలు చేయాలని అధికారులు ఆదేశించారు. ఏప్రిల్ 15 నుండి ధాన్యం కొనుగోలు కేంద్రాలు పెద్ద ఎత్తున ఏర్పాటు చేయాలని సూచించారు. యాసంగి (రబీ) లో 4,45,466 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని స్వీకరించడానికి లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. మెదక్ జిల్లాలో వన మహోత్సవంలో కార్యక్రమంలో లక్ష్యంగా మొక్కలు నాటి వాటి సంరక్షించాల్సిన బాధ్యత అధికారుల ది అన్నారు. ఈ సంవత్సరం వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా మెదక్ జిల్లాకు 31.7 లక్షల మొక్కలు నాటాలని నిర్దేశించిన లక్ష్యాలకు అనుగుణంగా పటిష్ట కార్యచరణ తో సిద్ధంగా ఉండాలన్నారు. జూలై మొదటి వారంలో ప్రారంభించే ఈ కార్యక్రమానికి జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నర్సరీలలో ఎక్కడెక్కడ మొక్కలు లభ్యమవుతాయి ఏ ఏ మొక్కలు నాటాల్సి ఉంటుంది అలాగే 2027 టార్గెట్, 2028 లక్ష్యాలను నిర్దేశించుకుని వాటిక అనుగుణంగా చర్యలు చేపట్టాలన్నారు.బాల్యవివాహాలు నిషేధించి అవగాహన కార్యక్రమాలునిర్వహించాలని అధికారులకు సూచించారు. తక్కువ బరువు, ఎత్తు కలిగిన చిన్న పిల్లలకు పౌష్టికాహారం అందించాలన్నారు. తక్కువ బరువు, ఎత్తు ఉన్న పిల్లల్ని గుర్తించి పరిత వెతిన సమస్యను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ప్రజావాణి , ఇతర దరఖాస్తులను పరిశీలించి శాశ్వతంగా పరిష్కరించాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్, సివిల్ సప్లయ్ అధికారులు పాల్గొన్నారు.



# చట్టపరమైన న్యాయం జరగాలి

### ప్రజావాణిలో ఫిర్యాదులు స్వీకరించిన జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు

**మెదక్, మార్చి,23(సిరిన్యూస్) :** చట్టపరమైన మార్గంలో ప్రతి ఒక్కరికీ న్యాయం అందించడమే పోలీస్ శాఖ ప్రధాన బాధ్యత అని జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు తెలిపారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని పలు గ్రామాల నుంచి వచ్చిన ప్రజలు తమ సమస్యలు, వివాదాలు, పోలీస్ సంబంధిత ఇబ్బందులను నేరుగా ఎస్పీ దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా ఫిర్యాదుదారులతో వ్యక్తిగతంగా మాట్లాడిన ఎస్పీ, వారి సమస్యలను సమగ్రంగా తెలుసుకుని, అందిన ప్రతి ఫిర్యాదును క్షుణ్ణంగా పరిశీలించారు. తక్షణ పరిష్కారం కోసం సంబంధిత సర్కిల్ ఇన్‌స్పెక్టర్లు, సబ్‌ఇన్‌స్పెక్టర్లకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. కొన్ని అంశాలపై సంబంధిత ఎస్‌హెచ్‌ఓలతో నేరుగా ఫోన్‌లో మాట్లాడి వేగవంతమైన చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రజావాణి కార్యక్రమం ద్వారా సమస్యలు త్వరితగతిన పరిష్కారమవుతూ ప్రజల్లో పోలీస్ శాఖపై నమ్మకం రోజురోజుకు మరింత పెరుగుతుందని ఎస్పీ పేర్కొన్నారు. ప్రజలు ఎలాంటి పైరవీలు అవసరం లేకుండా నేరుగా పోలీసులను సంప్రదించాలని సూచించారు.



# జిందగీ సరి ప్రత్యేక కథనం

- నేడు మండల కేంద్రమైన కొల్చారంలో అంగడి

**మెదక్, మార్చి,23(సిరిన్యూస్) :**

నేడు రాష్ట్రంలో దాదాపు పది రాష్ట్రాలకు చెందిన వలస కూలీలు జీవనోపాధి కొనసాగిస్తూ ఉన్నారు *సోమవారం నాడు * *సిరి దృష్టికి* ఒక విషయం వచ్చింది ఉత్తరప్రదేశ్ రాష్టానికి చెందిన దిల్షాద్ అనే వ్యక్తి పది రూపాయలకు ఎనిమిది సమోసాలు అమ్ముతూ కనిపించారు పది రూపాయలకు 8 సంవత్సరాలు ఎలా సాధ్యమవుతుంది అని అడగగా ప్రతిరోజు సికింద్రాబాద్ నుండి తమకు సమోసాలు పెద్ద ఎత్తున వస్తాయి వస్తాయని వాటిని కొల్చారం నగు సాంపల్లి కౌడిపల్లి చిలెన్ సెట్ వెల్దుర్తి తదితర గ్రామాలను ఆయా గ్రామాలలో జరుగుతున్న సంతలో సమోసాల విక్రం యం చేస్తూ జీవన ఉపాధి కొనసాగిస్తున్నామని సిరిథో అన్నారు* తమ స్వగ్రామం ఉత్తరప్రదేశ్ సుల్తాన్పూర్ జిల్లా 1183 కిలోమీటర్ల నుండి వచ్చి కౌడిపల్లి లో రూమ్ రెం టెంప్ట్ కు తీసుకొని జీవనం కొనసాగిస్తున్నామని అన్నారు తన పేరు దిల్ సబ్ భార్య ఉన్నట్లు తెలిపారు తమ జిందగీ ఇలా కొనసాగుతుందని అన్నారు.







# దేవాలయ భూమిలో.. డంపింగ్ యార్డు!

- ఫంక్షన్ హాల్ నిర్వాహకుల ఇష్టారాజ్యం
- నిజాంపేట మండలం చల్మెడ "మామిడి జ్యోతి" కన్వెన్షన్ హాల్ నిర్వాకం
- అపవిత్రమవుతున్న తిరుమలయ్య స్వామి దేవాలయ భూమి
- గుంతలు తీసి మాంసం వ్యర్థాలు, ఇతర వ్యర్థాలు యథేచ్ఛగా పారబోత

**రామాయంపేట, మార్చి 23 (సిరి న్యూస్)** భక్తికి, పవిత్రతకు నెలవైన దేవాలయ భూములు ఇప్పుడు కొందరి స్వార్థానికి, కక్కుర్తికి బలైపోతున్నాయి. మెదక్ జిల్లా నిజాంపేట మండలం చెల్మెడ గ్రామపంచాయతీ పరిధిలోని రామాయంపేటసిద్దిపేట 765డిజి హైవే పక్కన ఉన్న 'మామిడి జ్యోతి కన్వెన్షన్' ఫంక్షన్ హాల్ యాజమాన్యం నిబంధనలను తుంగలో తొక్కుతూ పక్కనే ఉన్న తిరుమలయ్య స్వామి దేవస్థాన భూమిని కలుషితం చేస్తోంది.

## అపవిత్రమవుతున్న తిరుమలయ్య స్వామి దేవాలయ భూమి

తిరుమలయ్య స్వామి దేవస్థానానికి ఉన్న వందలా ది ఎకరాల భూమిపై కొందరు వ్యక్తులు కన్నేశారు. ఇందులో భాగంగానే కన్వెన్షన్ హాల్‌లో జరిగే వివాహా లు, శుభకార్యాలకు సంబంధించిన వ్యర్థాలను పారబోయడానికి ఈ పవిత్ర భూమినే వేదికగా చేసుకున్నా రు. శుభకార్యాల అనంతరం మిగిలిపోయిన కుళ్ళిన ఆహార పదార్థాలు, మాంసం వ్యర్థాలు, ప్లాస్టిక్ పూలు మరియు ఇతర చెత్తాచెదారాన్ని ఆలయ ధర్మాదాయ శాఖ భూమిలో పడేస్తూ పర్యావరణాన్ని, ఆధ్యాత్మికతను దెబ్బతీస్తున్నారు.

## గుంతలు తీసి మరీ వ్యర్థాల విసిరివేత

వ్యర్థాలను డంపింగ్ యార్డుకు తరలిస్తే ఖర్చవుతుందని భావించిన యాజమాన్యం, ప్రహరీ గోడ పక్కనే ఉన్న దేవాలయ స్థలంలో పెద్ద బావి లాంటి గుంతను తవ్వింది. కూలీల ద్వారా దర్జాగా మాంసం వ్యర్థాలను, చెత్తను ఆ గుంతలో వేస్తూ పైన మట్టి కప్పేస్తూ ఆ ప్రాంతాన్ని ఒక అనధికారిక డంపింగ్ యార్డ్‌గా మార్చేశారు. అడిగే వారు లేకపోవడంతో వీరి ఆగడాలకు అడ్డులేకుండా పోయింది.

## లీజు ఇవ్వలేదు: ఆలయ ఈఓ స్పష్టత

ఈ వ్యవహారంపై ఆలయ ఈఓ రవికుమార్ ను సిరి పత్రిక విలేకరి వివరణ కోరగా కన్వెన్షన్ హాల్ యజమాని చెబుతున్న మాటల్లో వాస్తవం లేదని తేల్చి చెప్పారు. తాము ఎవరికీ ఎలాంటి భూమిని లీజుకు ఇవ్వలేదని ఆయన స్పష్టం చేశారు. ఒకవైపు ఆక్రమణలు, మరోవైపు వ్యర్థాలతో కలుషితం అవుతున్నా దేవాలయ పాలక మండలి సభ్యులు కన్నెత్తి చూడకపోవడంపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి.పవిత్రమైన ఆలయ భూమిని చెత్తాచెదారంతో నింపుతున్న వారిపై ఉన్నతాధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని, వెంటనే ఆ భూమిని శుభ్రం చేయించి ఆక్రమణల నుండి కాపాడాలని భక్తులు, స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.







## యాజమాన్యం నిర్లక్ష్య సమాధానం

ఈ అక్రమాలపై ప్రశ్నించిన రామాయంపేట విలేకరులకు కన్వెన్షన్ హాల్ యజమాని మామిడి గిరిమ య్య గుప్తా,అతని గుమస్తా బాగయ్య పొగరుబోతు సమాధానాలు ఇవ్వడం గమనార్హం. "ఖాళీ స్థలం ఉంది కాబట్టి వాడుకుంటున్నాం.. మా పద్ధతి ఇలాగే ఉం టుంది" అంటూ వారు బాధ్యతారాహిత్యంగా మాట్లాడటం స్థానికులను విస్మయానికి గురిచేస్తోంది. అంతేకాకుండా, చెత్త వేయడం కోసమే తాము ఒక ఎక రా దేవాలయ భూమిని లీజుకు తీసుకున్నామని యజ మాని అవాస్తవాలు ప్రచారం చేయడం గమనార్హం.

# స్వాతంత్ర సమరయోధుల ఆశయాలను కొనసాగించాలి

▪ మేర యువ భారత్ ఇంచార్జ్ శ్రీనివాస్ గౌడ్




**మెదక్ మార్చి,23(సిరిన్యూస్)** స్వాతంత్ర్య సమరయోధులను ఆదర్శంగా తీసుకొని వారి ఆశయాలను కొనసాగించాలని మేర యువ భారత్ ఇంచార్జి శ్రీనివాస్ గౌడ్ అన్నారు.సోమవారం మెదక్ పట్టణంలో షహీద్ దివాస్ సందర్భంగా షహీద్ దివస్ పాదయాత్ర - "నా భారతం, నా బాధ్యత" అంటూ విద్యార్థులు,యువత తో భారీ పాదయాత్ర నిర్వహించారు.ఈ సందర్భంగా మై భారత్ ఇంచార్జ్ శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ భగత్ సింగ్, శివరామ్, రాజ్‌గురు మరియు సుఖ్‌దేవ్ థాపర్ వంటి యువ స్వాతంత్ర్య సమరయోధుల అత్యున్నత త్యాగాలకు నివాళులర్పించడం జరిగిందన్నారు.షహీద్ దివస్ సందర్భంగా,మై భారత్ ' సంస్థ దేశవ్యాప్తంగా జిల్లా స్థాయిలో పాదయాత్రను నిర్వహిస్తోందని అందులో భాగంగానే మెదక్ పట్టణము లో షహీద్ దివస్ పాదయాత్ర నిర్వహించడం జరిగిందన్నారు."నా భారతం, నా బాధ్యత" అనే నినాదంతో సాగే ఈ యాత్ర, అమరవీరుల స్మరణను కార్యాచరణగా మార్చాలని మరియు దేశ నిర్మాణం, పౌర బాధ్యత, సామాజిక అభివృద్ధిలో యువతను భాగస్వాములను చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. మెదక్ పట్టణ సీఐ మహేష్ మాట్లాడుతూ విద్యార్థులు మత్తు కు బానిసలు కావొద్దని మద్యపానానికి మత్తు కు దూరంగా ఉండాలన్నారు.దేశభక్తి పెంచుకుని విద్యలో క్రీడల్లో రాణించాలన్నారు. ప్రతి యువత స్వాతంత్ర సమరయోధుల స్ఫూర్తిని తీసుకొని దేశంకోసం ఆలోచించాలన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు ఇప్ప భరత్ కుమార్ పట్టణ అధ్యక్షుడు నాయిని ప్రసాద్ బీజేవైఎం అధ్యక్షుడు సతీష్, బాబ్లూ ఉదయ్, ప్రశాంత్, సన్నీ, భారత్ సింగ్, హరిహరన్ కాశీనాథ్, తదితరులు పాల్గొన్నారు.

# అసెంబ్లీకి వెళ్తుంటే అడ్డుకోవడం పోలీసులకు తగదు



**రామాయంపేట, మార్చి 23 (సిరి న్యూస్)** సోమవారం నాడు అసెంబ్లీ ముట్టడికి బయలుదేరిన ఉమ్మడి రామాయంపేట మండలానికి సంబంధించిన భారతీయ జనతా పార్టీ కార్యకర్తలను అక్రమంగా అరెస్టు చేయడాన్ని స్థానిక బిజెపి నాయకులు తీవ్రంగా ఖండించారు. ఇటువంటి అరెస్టులు మమ్మల్ని ఆపలేవు ప్రభుత్వ ద్వంద వైఖరి మోసపూరిత వాగ్దానాలను, ఆరు గారంటీలను తుంగలో తొక్కిన ప్రభుత్వాన్ని ప్రశ్నించడానికి వెళ్తుంటే కాంగ్రెస్ కార్యకర్తలు లాగా భారతీయ జనతా పార్టీ కార్యకర్తలను పోలీసులు అరెస్టు చేయడం బాధాకరము ....శోచనీయం అన్నారు. ఇటువంటి అక్రమ అరెస్టులు భారతీయ జనతా పార్టీని అడ్డుకోలేవు. రాబోయే రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీస్తాం ప్రశ్నిస్తాం భారతీయ జనతా పార్టీ ఎప్పుడూ కూడా ప్రజల ప్రక్షాళన ప్రజల కోసం పనిచేస్తుంది ఈ అక్రమ అరెస్టులను పార్టీ తీవ్రంగా ఖండిస్తా ఉందన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను పక్కాగా పరిశీలించాలి

▪ జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్



**మెదక్ మార్చి,23(సిరిన్యూస్)** సమస్యల పరిష్కారం కోరుతూ ప్రజలు ప్రజావాణిలో అందచేసిన దరఖాస్తుల పరిష్కారానికి అధికారులు పక్కాగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ప్రతి మాసింగ్ తెలిపారు. సోమవారం ఐడిఓసి కార్యాలయంలో అన్ని శాఖల అధికారులతో కలిసి ప్రజావాణి నిర్వహించి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన మొత్తం.73 దరఖాస్తులు స్వీకరించి తక్షణ చర్యలకు సంబంధిత శాఖల అధికారులకు ఎండార్స్మెంట్ చేసినట్లు తెలిపారు. అట్టి దరఖాస్తులను అధికారులు జాప్యం చేయక పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజావాణిలో వచ్చిన అన్ని దరఖాస్తులు వచ్చే సోమవారం నిర్వహించనున్న ప్రజావాణి నాటికి పూర్తిగా పరిష్కారమయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆమె స్పష్టం చేశారు. సమస్యల పరిష్కారం కోసం ప్రజలు సుదూర ప్రాంతాల నుంచి కార్యాలయానికి వచ్చి దరఖాస్తులు ఇస్తున్నారని, అందువల్ల అధికారులు దరఖాస్తులు పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని తెలిపారు. దరఖాస్తుల పరిష్కారంలో పర్యవేక్షణ లోపిస్తే సంబంధిత అధికారులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్, డిఆర్డిఓ పి డి శ్రీనివాసరావు,అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ▪ కాట్రియాల గ్రామంలో శివాజీ విగ్రహం ఏర్పాటుకు భూమి పూజ



**రామాయంపేట, మార్చి 23 (సిరి న్యూస్)** మెదక్ జిల్లా రామాయంపేట మండలం కాట్రియాల గ్రామంలో శివాజీ విగ్రహం ఏర్పాటుకు సోమవారం భూమి పూజ నిర్వహించారు. స్థానిక దుర్గామాత యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్న శివాజీ విగ్రహం ఏర్పాటుకు స్థానిక సర్పంచ్ కొత్త స్రవంతి రాజేందర్ గుప్తా చేతుల మీదుగా భూమి పూజ నిర్వహించారు. గ్రామస్తుల సహకారంతో విగ్రహ నిర్మాణాన్ని త్వరలో పూర్తిచేసి ప్రారంభోత్సవం చేస్తామని ఈ సందర్భంగా వారు తెలిపారు. హిందూ సామ్రాజ్య స్థాపన కోసం కృషి చేసిన మహనీయుడు శివాజీ మహారాజ్ అని, యువత శివాజీ మహారాజ్ ను ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఉప సర్పంచ్ బాబు నాయక్, వాడు సభ్యులు పాటు అధికారులు యువజన సంఘాల నాయకులు దుర్గ మాత యూత్ అధ్యక్షుడు చాకలి శ్యామ్, మాజీ సర్పంచ్ మైలారం శ్యామ్, శ్యామ్ రెడ్డి, శ్రీశైలం రెడ్డి, కొప్పుల హనుమాన్లు,బిక్షపతి, శ్రీశైలం, సత్యపాల్ నాగరాజు, రమేష్ చారి,పాల్గొన్నారు

# వర్షాకాలం లోపు ముంపు ప్రాంత ప్రజల సమస్యలను పరిష్కరిస్తాం




**రామాయంపేట, మార్చి 23 (సిరి న్యూస్)** వర్షాకాలం ప్రారంభమయ్యే లోపు రామాయంపేట మున్సిపాలిటీ పరిధిలోని ముంపు ప్రాంత ప్రజల సమస్యల పరిష్కరించేందుకు కృషి చేస్తామని రామాయపేట మున్సిపల్ కౌన్సిలర్ గజవాడ నాగరాజు అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని 11, 12వ వార్డు అక్కల బస్తీలో ముంపు ప్రాంత ప్రజల సమస్యల పరిష్కారానికి అధికారులతో కలిసి పరిశీలించారు. ఇటీవల వర్షాలు కురవడంతో ఇళ్లల్లోకి నీరు చేరి అక్కల బస్తివాసులు ఇబ్బంది పడుతున్న నేపథ్యంలో ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ మేరకు సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నారు. సోమవారం మున్సిపల్ ఇంజనీర్ అధికారులతో కలిసి కౌన్సిలర్ గజవాడ నాగరాజు, దేవుని రంజిత్, పుట్టి సందీప్ అక్కల బస్తి వద్ద డ్రైనేజ్ నిర్మాణాన్ని పరిశీలించారు. త్వరలో పనులు ప్రారంభించి డ్రైనేజ్ నిర్మాణం చేపట్టి శాశ్వత పరిష్కారానికి చర్యలు చేపడతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఇంజనీర్ అధికారులతో పాటు పాలకవర్గం సభ్యులు పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ చింతల యాదగిరి ఉన్నారు.



# రామాయంపేట మున్సిపల్ ఇన్చార్జి కమిషనర్ గా గణేష్ రెడ్డి



**రామాయంపేట, మార్చి 23 (సిరి న్యూస్)** రామాయంపేట ఇన్‌చార్జ్ మున్సిపల్ కమిషనర్‌గా బి గణేష్ రెడ్డి అదనపు బాధ్యతలు స్వీకరించారు. ఆయన తూప్రాన్ మున్సిపల్ కమిషనర్‌గా కూడా తన సేవలను కొనసాగిస్తున్నారు. ప్రజా ప్రతినిధుల సహకారంతో, రామాయంపేట పట్టణం ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు. పారిశుధ్యం, నీటి సరఫరా మరియు విద్యుత్ సదుపాయాలు సక్రమంగా అందేలా తగిన చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ రఘువరన్ పాల్గొన్నారు.

# 25న జరిగే పెన్షనర్ల జేఏసీ నిరసన ను జయప్రదం చేయండి



**సిద్ధిపేట మార్చి 23 ( సిరి న్యూస్)** <సిద్ధిపేట జిల్లా పెన్షనర్స్ జాయింట్ యాక్షన్ కమిటీ (జేఏసీ) ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం ముందు నిర్వహించనున్న నిరసన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని జేఏసీ నాయకులు పిలుపునిచ్చారు. ఆల్ ఇండియా స్టేట్ పెన్షనర్స్ ఫెడరేషన్ పిలుపు మేరకు ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు తెలిపారు. జేఏసీ కన్వీనర్ జోగు బిక్షపతి మాట్లాడుతూ, పెన్షనర్లను జనవరి 2026కు ముందు రిటైర్ అయిన వారు, ఆ తరువాత రిటైర్ అయిన వారిగా రెండు వర్గాలుగా విభజించి, వారికి వర్తించాల్సిన పి.ఆర్.సి (PRC), డి.ఆర్ (DA) వంటి ప్రయోజనాల్లో వివక్ష చూపించే ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం గత సంవత్సరం మార్చి 25, 2025న పార్లమెంట్‌లో వ్యాలిడేషన్ చట్టాన్ని ప్రవేశ పెట్టి ఆమోదింపజేసిందని విమర్శించారు. ఈ వ్యాలిడేషన్ చట్టాన్ని వెంటనే ఉపసంహరించాలనే డిమాండ్‌తో మార్చి 25 బుధవారం ఉదయం 11 గంటలకు కలెక్టర్ కార్యాలయం ముందు పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. అనంతరం కలెక్టర్‌కు మెమోరాండం సమర్పించనున్నట్లు పేర్కొన్నారు. పెన్షనర్లు అధిక సంఖ్యలో హాజరై ఈ నిరసనను విజయవంతం చేయాలని జేఏసీ నాయకులు కోరారు. ఈ సమావేశంలో జేఏసీ ప్రతినిధులు చిల్లా నర్సింలు, బోరెడ్డి మధుసూదన్ రెడ్డి, అన్నమరెడ్డి, పోలీసు రాజులు, వీరారెడ్డి, శ్రీరామ్, ఆంజనేయులు, విశ్వనాథం, నారాయణరెడ్డి, బన్సీలాల్, భగవాన్ రెడ్డి, నాగేందర్, శ్రీనివాస్, రవీందర్ రెడ్డి, ఇంద్రసేనారెడ్డి, కొండయ్య, పరుశరాములు, రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అబద్దాల అంబాసిడర్

- ఉద్యమ ద్రోహి తో మలినమైన నడి గడ్డ
- అభివృద్ధి ప్రదాతలతో సాధ్యం అయింది అయిల్ ఫామ్ ఫ్యాక్టరి
- కృతజ్ఞతజ్ఞత గా కెసిఆర్, హరీష్ రావు చిత్ర పటాలకు పాలభిషేకం చేసిన బి ఆర్ ఎస్ నేతలు



**సిద్దిపేట మార్చి 23 (సిరి న్యూస్ )** సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం నర్మెట్టలోని ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ వద్ద బీఆర్ఎస్వి నాయకులు నిరసన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సిద్దిపేటకు నిధులు విడుదల చేయకుండా, అబద్దాలతో జిల్లా ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని బీఆర్ఎస్వి సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు రెడ్డి యాదగిరి, పట్టణ సమన్వయ కర్త ఇరుగంటి రమేష్ తీవ్రంగా మండిపడ్డారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్వి ఆధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్,మాజీ మంత్రి హరీష్ రావు చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. అనంతరం సీఎం సభాస్థలిని శుద్ధి చేసే కార్యక్రమం చేపట్టారు. అయితే భారీగా మోహరించిన పోలీసులు నాయకులను సభా ప్రాంగణంలోకి అనుమతించకుండా అడ్డుకున్నారు. రెడ్డి యాదగిరి మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలోనే కెసిఆర్, హరీష్ రావు కృషి వల్ల ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ స్థాపించబడిందని తెలిపారు. ప్రస్తుత ముఖ్యమంత్రి కేవలం ప్రారంభోత్సవానికి మాత్రమే వచ్చారని, కానీ ఎటువంటి కొత్త నిధులు విడుదల చేయలేదని ఆరోపించారు. BRSV సిద్దిపేట జిల్లా అధ్యక్షులు రెడ్డి యాదగిరి నంగునూర్ మండల సమన్వయ కర్త తప్పేట పర్శరాములు దాసరి రమేష్ రంగు చింటు md గఫూర్ కిరణ్ గౌడ్ ఇరుగంటి రమేష్ పెర్క మధు అనిల్ రెడ్డి శ్రవణ్ గౌడ్ మద్దూరి రాజు సంపంగి శ్రీకాంత్ రజినీకాంత్ నాగరాజు యాదవ్ లక్కీ ప్రభాకర్ బింగి విజయ్ రాజు చిలపూర్ కొరివి తిరుపతి, సుండు పర్శరాములు, సారయ్య,భాను, సాయి,చింటు గౌడ్, అరవింద్ , సోహెల్, చిన్న, రాజు, వంశీ, శ్రీను, రాజు, కుమార్, బాల్ రాజు పాల్గొన్నారు...



**సదాశివపేట. మార్చి 23. (సిరిన్యూస్)** బిజెపి జాతీయనాయకుడు మురళీధర్రావు ఝురాసంఘంలోని కేతకి సంగమేశ్వరదేవాలయానికి పూజలు చేయడానికి వెళుతున్న సందర్భంగా బిజెపీ మాజి రాష్ట్ర కార్యవర్గసభ్యుడు నెమలికొండ వేణుమాధవ్ ఆధ్వర్యంలో బిజెపి నేతలతో కలిసి స్వాగతం పలికి శాలువాలతో సన్మానించారు. సదాశివపేట బైపాస్ రోడ్లో హైద్రాబాద్ నుండి ఝురానంఘం కు వెళుతున్న బిజెపి జాతీయ నాయకుడు మురళీధరరవుకు ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు నర్సింలు, నందు, రాము, నవీన్, యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.

# రామాయంపేటలో భగత్ సింగ్ వర్ధంతి సందర్భంగా క్యాండిల్ ర్యాలీ



**రామాయంపేట, మార్చి 23 (సిరి న్యూస్)** భగత్ సింగ్ వర్ధంతి సందర్భంగా క్యాండిల్ ర్యాలీనీ మెదక్ జిల్లా రామాయంపేట మండల కేంద్రంలో సోమవారం సిఐటియు ఆధ్వర్యంలో మున్సిపల్ కార్మికులు నిర్వహించారు. స్వాతంత్ర్య సమరయోధుడు భగత్ సింగ్ వర్ధంతి పురస్కరించుకొని స్థానిక సిఐటియు కార్యాలయం నుంచి ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా కార్మికులు భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. దేశం కోసం ప్రాణాలు అర్పించిన మహనీయుడు భగత్ సింగ్ అని కొనియాడుతూ, యువత ఆయనను ఆదర్శంగా తీసుకుని దేశాభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పలువురు కార్మికులు, నాయకులు పాల్గొని దేశభక్తి నినాదాలతో ప్రాంతాన్ని మార్మోగించారు.

# రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి చేస్తా

- ఎమ్మెల్యే చొరవతో మూడు లక్షల సిసి రోడ్డు నిధులు మంజూరు



**కొల్చారం మార్చ్ 23( సిరి న్యూస్ )** ప్రారంభించిన సర్పంచ్ సంగమేశ్వర్ కొల్చారం రాజకీయాలకతీతంగా గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని సర్పంచ్ నెల్లి సంగమేశ్వర్ తెలిపారు సోమవారం రాంపూర్ గ్రామంలో ఎన్ఆర్ఈజీఎస్. ఎమ్మెల్యే సునీత రెడ్డి చొరవతో నిధులు మంజూరు చేయడం జరిగిందని పేర్కొన్నారు సిసి రోడ్డు నిర్మాణం పనులు ప్రారంభించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామంలో అందరితో కలుపుకొని పోయి గ్రామాన్ని అభివృద్ధి దిశగా తీర్చిదిద్దానని తెలిపారు ముఖ్యంగా గ్రామంలో కొన్ని సిసి రోడు నిర్మాణాలు మరియు శిథిలావస్థమైన వాటర్ ట్యాంక్ నిర్మాణ పనులు కోసం ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్తారని తెలిపారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ శ్రీశైలం నాయకులు పోచయ్య ప్రశాంత్ రవి గంగరాజు వార్డు సభ్యులు రాందాస్ బాలమణి మంగమ్మ సునీత సాయిలు తోపాటు పలువురు పాల్గొన్నారు.

# సమయ పాలన పాటించ కుంటే చర్యలు



**పటాన్ చెరు, మార్చి 23, (సిరి న్యూస్)** జిల్లాలో అందరూ టీచర్లు కచ్చితంగా సమయ పాలన పాటించాలని జిల్లా విద్యా శాఖ అధికారి వై వెంకటేశ్వర్లు అన్నారు. సోమ వారం రాత్రి ఆయన జిన్నారం మండల పరిధి లోని సోలక్ పల్లి ప్రాథమిక పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల రికార్డులు పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ రోజూ సమయ పాలన పాటిస్తూ తమ విధులు నిర్వహించాలని ఆదేశించారు. అలాగే పాఠశాల లో వాతావరణం పరిశుభ్రం గా ఉంచుకోవాలన్నారు. మధ్యాహ్న భోజనం టీచర్లు రుచి చూసిన తర్వాత విద్యార్థులకు వండించాలన్నారు. అంతకు ముందు ఆయన జిన్నారం గురుకుల పాఠశాల లో కొనసాగుతున్న పదో తరగతి పరీక్షల నిర్వహణ తీరును పరిశీలించారు. సోలక్ పల్లి ప్రాథమిక పాఠశాలలో తనిఖీ సమయంలో హెడ్ మాస్టర్ కుసుమ సహాయ ఉపాధ్యాయురాలు రజనీ తదితరులు ఉన్నారు.

# బక్రి చెప్యాల ఉన్నత పాఠశాలలో ఘనంగా ప్రపంచ వాతావరణ దినోత్సవ వేడుకలు




**సిద్దిపేట మార్చి 23 (సిరి న్యూస్ )** ప్రపంచ వాతావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బక్రి చెప్యాల లో ఎకో క్లబ్ ఆధ్వర్యంలో సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఇట్టి సమావేశానికి ప్రధానోపాధ్యాయులైన నాగేందర్ రెడ్డి అధ్యక్షత వహించగా , ఉపాధ్యాయులు పూర్ణచందర్ రావు, రమాదేవి, లక్ష్మయ్య,యాదమ్మ మరియు ఆరు నుండి తొమ్మిదవ తరగతి విద్యార్థులు పాల్గొన్నారు. ప్రపంచ వాతావరణంలో చాలా వేగంగా మార్పులు సంభవిస్తున్నాయని వాటికి ప్రధాన కారణం మానవ కార్యకలాపాలే నని ప్రధాన ఉపాధ్యాయులు పేర్కొన్నారు. సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు పూర్ణ చందర్ రావు మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా స్వార్థపూరితమైన అభివృద్ధి నమూనాల వల్ల పర్యావరణం వేగంగా క్షీణించిపోతున్నదని ఫలితంగా భూతాపం పెరిగిపోవడం, అడవులు క్షీణించిపోవడం, మంచినీటి కొరత ఏర్పడటం, జీవవైవిధ్యం విధ్వంసం కావడం జరుగుతున్నాయని వివరించారు. వీటిపై అందరికీ అవగాహన కలిగించడానికి పాఠశాల ఎకో క్లబ్ ఆధ్వర్యంలో మార్చి 20వ తేదీన ప్రపంచ పిచ్చుకల దినోత్సవం, 21వ తేదీన ప్రపంచ అటవీ దినోత్సవం, మరియు 22వ తేదీన ప్రపంచ నీటి దినోత్సవం నిర్వహించి ఈరోజు @మార్చి 23 న ప్రపంచ వాతావరణ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లుగా పేర్కొన్నారు. రోజురోజుకు భూతాపం పెరిగిపోతుండటం వల్ల చిన్న ప్రాణులైన పక్షులు , పిచ్చుకలు కనుమరుగైపోతున్నాయని వాటి పరిరక్షణకు పాఠశాల విద్యార్థుల సహాయంతో గింజ ధాన్యాలను, నీటి పాత్రలను పాఠశాల ఆవరణంలో పక్షులకు అందుబాటులో ఉండేటట్లుగా ఏర్పాటు చేసినట్టుగా తెలియజేశారు. పాఠశాల తెలుగు ఉపాధ్యాయులు వరికోలు లక్ష్మయ్య పర్యావరణంలోని ప్రతి జీవి ప్రాధాన్యతను గూర్చి పద్య రూపంలో వివరించారు. ఇట్టి కార్యక్రమంలో విద్యార్థులు మమేకమై ప్రకృతి పరిరక్షణలో సైనికుల లాగా తమ పాత్రను పోషిస్తామని ప్రతిజ్ఞ చేశారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాబ్ మేళా




**మెదక్ మార్చి, 23(సిరిన్యూస్)** మెదక్ లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల,విద్యాశాఖ మరియు కెరిర్ గైడెన్స్ అండ్ ప్లేస్మెంట్ సెల్ ఆధ్వర్యంలో ప్రముఖ ఔషధ సంస్థ ఎం ఎస్ ఎన్ లాబరోటరీస్ ప్రైవేట్ లిమిటెడ్ తో కలిసి జాబ్ మేళాను నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ డాక్టర్ హుస్సేన్ ఒక ప్రకటన లో తెలిపారు. ఈ నెల 24 వ తేదీ మంగళవారం ఉదయం 11.00 గంటలకు కాలేజీ సెమినార్ హాల్లో నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి కన్వీనర్గా డాక్టర్ ప్రవీణ్ కుమార్ వ్యవహరిస్తున్నారు. ఎం ఎస్ ఎన్ లాబరోటరీ ఒక అంతర్జాతీయ స్థాయి ఫార్మాస్యూటికల్ సంస్థగా హైదరాబాద్లో ప్రధాన కార్యాలయంతో 100 కి పైగా దేశాలకు ఔషధాలను ఎగుమతి చేస్తోంది. ఈ సంస్థలో ప్రస్తుతం సుమారు 500 ఉద్యోగ అవకాశాలు అందుబాటులో ఉన్నాయన్నారు. ఈ జాబ్ మేళాలో క్రింది పోస్టులకు నియామకాలు నిర్వహించబడతాయి: సెల్ఫ్ డిటెక్టెడ్ టీమ్స్ అను ఉద్యోగానికి ఇంటర్మీడియట్ ఎంపీసీ బైపీసీ లో 50 శాతం మార్కులతో 2024 తరువాత పాసై, 17 నుండి 21 సంవత్సరాలు కలిగి ఉండాలి. దీనికి వార్షిక వేతనం 1,80,000. ఈ ఉద్యోగానికి ఏడాది పాటు ఉచిత వసతి ఇతర అలవెన్సులు ఉంటాయి. బీఎస్సీ కెమిస్ట్రీ అర్హత కలిగిన ప్రొడక్షన్ డిపార్ట్మెంట్ ఉద్యోగాలకు అభ్యర్థులు 2022 తరువాత పాసై ఉండాలి.. వీరికి వార్షిక వేతనం ₹2,50,000. ఉచిత రవాణా తో పాటు ఇతర అలవెన్స్ ఉంటాయి. క్వాలిటీ కంట్రోల్ మరియు రీసెర్చ్ డెవలప్మెంట్ ఉద్యోగానికి ఎమ్మెస్సీ ఆర్గానిక్ కెమిస్ట్రీ పాసై ఉండాలి. వీరికి మూడు లక్షల వార్షిక వేతనం ఉంటుంది. ఇతర అలవెన్సులు ఉంటాయి. ఇది కేవలం పురుష అభ్యర్థులకు మాత్రమే.

**ఎంపిక విధానం:** అభ్యర్థులకు బేసిక్ కెమిస్ట్రీపై రాత పరీక్ష మరియు అనంతరం మౌఖిక ఇంటర్వ్యూ నిర్వహించబడుతుంది.ఈ జాబ్ మేళాలో పాల్గొనదలచిన విద్యార్థులు తమ అర్హత పత్రాలతో (సర్టిఫికేట్లు) సమయానికి హాజరుకావాలని ప్రిన్సిపాల్ తెలిపారు. మెదక్ మరియు పరిసర ప్రాంతాల డిగ్రీ, ఇంటర్ విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులకు ఉపాధి అవకాశాలు కల్పించడం, పరిశ్రమలతో విద్యాసంస్థల అనుసంధానాన్ని బలోపేతం చేయడం ప్రధాన ఉద్దేశమని కన్వీనర్ తెలిపారు.

# కేతకిలో ప్రత్యేక పూజలు



**ఝరాసంఘం, మార్చ్ 23{సిరి న్యూస్}** ఝరాసంఘం మండలం లో గల సుప్రసిద్ధ క్షేత్రం శ్రీ కేతకి సంగమేశ్వరాలయం లో బీజేపీ జాతీయ నాయకులు మురళీధర్ రావు గారు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.కేతకి ఆలయ చైర్మన్ శేఖర్ పాటిల్ గారు మురళీధర్ రావు గారిని కలిసి ఆలయ కమిటీ తరపున సన్మానం చేశారు. స్వామి వారి దర్శనానంతరం మండల బీజేపీ నాయకులను కలిసి పార్టీ స్థితిగాతులపై సమీక్ష నిర్వహించారు. మండలంలో యువనాయకత్వం పై ప్రశంసిస్తూ పార్టీ కొరకు కష్టపడి పనిచేసే ఏ ఒకరిని కూడా అధిష్టానం విస్మరించదు కాబట్టి కష్టపడి పనిచేసి వచ్చే ఎన్నికల్లో జహీరాబాద్ అసెంబ్లీ స్థానాన్ని గెలవాలని నాయకులకు సూచన చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు మల్లయ్య స్వామి,మల్లికార్జున్ పాటిల్, సంగమేశ్వర్ పాటిల్, ఠాకూర్ శ్రావణ్ సింగ్, ఠాకూర్ రాజేందర్ సింగ్ , నాగరాజ్ పాటిల్, శ్రీనివాస్ పాటిల్ తదితరులు పాల్గొన్నారు

## టిపిసిసి రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు స్వర్ణను కలిసిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు



**శివంపేట్ మార్చ్ 23 ( సిరి న్యూస్ )** శివంపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొడకంచి సుదర్శన్ గౌడ్, మరియు మెదక్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చిలుముల సుహాసిని తో కలిసి తెలంగాణ రాష్ట్ర టీపీసీసీ మహిళా అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం శుభాకాంక్షలు తెలుపుతూ పూల బొకే ఇచ్చి శాలువతో ఘనంగా సన్మానించారు.

# రామేశ్వరంబండ మల్లన్న గుట్ట జాతరలో పాల్గొన్న ఎమ్మెల్యే జిఎంఆర్



**పటాన్ చెరు, మార్చి 23, (సిరి న్యూస్):** ఇంద్రేశం మున్సిపల్ పరిధి లోని రామేశ్వరం బండ గ్రామ పరిధిలో గల మల్లన్న గుట్ట స్వామి దేవాలయంలో సోమవారం నిర్వహించిన స్వామి వారి కల్యాణోత్సవం, జాతర మహోత్సవంలో పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ ధర్మకర్త, కౌన్సిలర్ అంతిరెడ్డి ఎమ్మెల్యే జిఎంఆర్ ను ఘనంగా సన్మానించారు. మల్లన్న స్వామి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## పేట మండల బిజెపి నాయకులు ముందస్తు అరెస్ట్



**పెద్ద శంకరంపేట, మార్చి 23, (సిరి న్యూస్):** కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలు నిరసిస్తూ భారతీయ జనతా పార్టీ రాష్ట్ర శాఖ కమిటీ పిలుపు మేరకు చలో అసెంబ్లీ ముట్టడి కార్యక్రమానికి వెళుతున్న పెద్ద శంకరంపేట మండల బిజెపి నాయకులను సోమవారం పేట పోలీసులు ముందస్తు అరెస్ట్ చేశారు. మండల బిజెపి అధ్యక్షుడు శ్రావణ్ కుమార్. బి జె వై ఎమ్ అధ్యక్షుడు బుగుడాల కృష్ణ, బిజెపి నాయకులు అనిల్, ఎర్ర శ్రీహరి, సురేష్, శంకర్రావు, తదితరులను పోలీసులు ముందస్తు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు.

## విప్లవ వీరుడు భగత్ సింగ్

- ఏఐటీయూసీ మండల కార్యదర్శి శంకరప్ప



**సదాశివపేట.మార్చి 23.(సిరిన్యూస్)** దేశ స్వాతంత్రం కోసం పోరాటమే ఊపిరిగా కదం తొక్కిన వీరుడు భగత్ సింగ్ అని ఏఐటీయుసి మండల కార్యదర్శి శంకరప్ప అన్నారు. సోమవారం సదాశివపేట నుండి సిపిఐ పార్టీ కార్యాలయంలో భగత్ సింగ్ వర్ధంతి సందర్భంగా భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా శంకరప్ప మాట్లాడుతూ భగత్ సింగ్ ప్రాణ త్యాగం ఎంతోమందికి స్ఫూర్తిదాయకమన్నారు. దేశాన్ని బ్రిటిష్ పాలకుల కబంధహస్తాల నుండి విముక్తి కల్పించేందుకు ఎంతో మంది యువకులు భగత్ సింగ్ ప్రాణ త్యాగం చేశారని చెప్పారు. సిపిఐ నాయకులు ముస్తఫా, సాదిక్ అలీ, జ్యోతి, మంజుల,దేవి, శాంతిబాయి తదితరులు పాల్గొన్నారు.



## ఉపాధి హామీ పథకాన్ని దెబ్బతీసేందుకు

# కేంద్ర ప్రభుత్వం కుట్రలు

**సదాశివపేట.మార్చి23. (సిరిన్యూస్)** గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని దెబ్బతీసేందుకు కేంద్ర బిజెపి ప్రభుత్వం కుట్ర చేస్తుందని, ఈ పథకాన్ని పోరాటాలతో కాపాడుకోవాలని, కూలీలకు నష్టం చేసే ఫోటో క్యాప్చర్ వెంటనే రద్దు చేయాలని, పెండింగ్ లో ఉన్న కూలీని తక్షణమే ఇవ్వాలని,ఈనెల 25 తేదీన చలో కలెక్టరేట్ నిర్వహిస్తామని, ఈ కార్యక్రమంలో ఉపాధి కూలీలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని సిపిఎం సదాశివపేట ఏరియా కార్యదర్శి ప్రవీణ్ కుమార్ పిలుపునిచ్చారు. సదాశివపేట మండలంలో వివిధ గ్రామాల్లో పర్యటన చేస్తూ ఉపాధి కూలీల సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 25న సంగారెడ్డి కలెక్టర్ కార్యాలయం ముందు జరిగే ధర్నా జయప్రదం చేయాలని కరపత్రాన్ని ఆయన విడుదల చేశారు. ఈ సందర్భంగా ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసి కుట్రలు పెద్ద ఎత్తున చేస్తుందని అన్నారు. ఉపాధి కూలీలకు ఫోటో క్యాప్చర్ తో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. వార వారం చెల్లించవలసిన కూలీ డబ్బులు ఆరు వారాలైన డబ్బులు చెల్లించలేదని, కేంద్ర ప్రభుత్వం 125 రోజులకు పని దినాలు పెంచుతున్నమని ప్రగల్బల్ పలుకుతుందని, బడ్జెట్లో నిధులు తగ్గించి ఏరకంగా పని దినాలు పెంచుతారని అన్నారు. ఇప్పటివరకు ఈ పథకానికి కేంద్రం 90 శాతం రాష్ట్రం 10 శాతం నిధులు కేటాయింపు ఉండేదని, విబి జి రామ్ జి చట్టం తేవడంతో కేంద్రం 60 శాతం రాష్ట్రం 40 శాతం నిధుల కేటాయింపు ఉండాలని రాష్ట్రాల మీద పెద్ద ఎత్తున భారం వేస్తుందని, ఉపాధి హామీ పథకాన్ని దెబ్బతీసే కుట్రలోనే కేంద్ర ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తుందని అన్నారు. పేద ప్రజలకు ఉపయోగపడే ఉపాధి హామీ పథకాన్ని కాపాడుకునేందుకు పోరాటాలకు సిద్ధం కావాలని,ఉపాధి కూలీల సమస్యలు పరిష్కరించాలని ఈ నెల 25 తేదీన సంగారెడ్డి కలెక్టర్ కార్యాలయం ముందు జరిగే ధర్నా పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని ఆయన ఉపాధి కూలీలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు శ్రీనివాస్ ఉపాధి కూలీలు తదితరులు పాల్గొన్నారు.

## డిజిటల్ హెల్త్ ప్రొఫైల్ అమలుకు

# ఆరోగ్య సేవల్లో కీలక ముందడుగు




**సంగారెడ్డి, మార్చి 23 (సిరిన్యూస్):** సంగారెడ్డి జిల్లాను డిజిటల్ హెల్త్ ప్రొఫైల్ అమలుకు పైలెట్ జిల్లాగా ఎంపిక చేసిన నేపథ్యంలో ఆరోగ్య రంగంలో మరో కీలక ముందడుగు పడింది. సోమవారం నుండి సంగారెడ్డి డివిజన్ పరిధిలోని 15 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, రెండు ఏరియా ఆసుపత్రులు, మూడు పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి, ఒక కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో రోగుల డిజిటల్ హెల్త్ ప్రొఫైల్‌ను సంబంధిత సాఫ్ట్‌వేర్‌లో ప్రయోగాత్మకంగా నమోదు చేయడం ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావీణ్య ఇందిరానగర్‌లోని పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి, డిజిటల్ హెల్త్ ప్రొఫైల్ నమోదు ప్రక్రియ, డేటా ఎంట్రీ, రోగుల వివరాల సేకరణ విధానాన్ని సమగ్రంగా పరిశీలించారు. రోగుల ఆరోగ్య చరిత్రను డిజిటల్ రూపంలో భద్రపరచడం ద్వారా వైద్య సేవలను మరింత సమర్థవంతంగా అందించ వచ్చని ఆమె తెలిపారు. నెట్‌వర్క్, టెక్నికల్ సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రతి రోజు ప్రగతిని సమీక్షిస్తూ, సమర్థవంతంగా అమలు చేపట్టాలని సూచించారు. డిజిటల్ హెల్త్ ప్రొఫైల్ అమలు ద్వారా రోగుల ఆరోగ్య చరిత్ర, పరీక్షల వివరాలు, చికిత్స సమాచారం అన్నీ ఒకే వేదికపై అందుబాటులో ఉండి, అత్యవసర పరిస్థితుల్లో వేగవంతమైన వైద్య సేవలు అందించేందుకు ఇది ఎంతో దోహదపడుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి వసంత్ రావు,డాక్టర్ శశాంక్, మెడికల్ ఆఫీసర్లు, సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

## దొంతి గ్రామంలో బాధిత కుటుంబాలకు

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేత

▪ బిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు!!



**శివంపేట మార్చి 23( సిరి న్యూస్ )** శివంపేట మండల కేంద్రంలోని దొంతి గ్రామంలో బాధిత కుటుంబాలకునర్సాపూర్ శాసన సభ్యులు వాకిటి సునీతా లక్ష్మారెడ్డి సహకారంతోముఖ్యమంత్రి సహాయ నిధి నుండి దొంతి గ్రామానికి చెందిన జయప్రద తండ్రి లక్ష్మీ నరసయ్య, మరియు చిన్నగారి పెద్ద కృష్ణ తండ్రి రాములు ఎమ్మెల్యే ముఖ్యమంత్రి సహాయనిధి నుండి వారికి చెక్కుల రూపాన ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా శివంపేట మాజీ మండల కోఆప్షన్ సభ్యుడు లాయక్ మాట్లాడుతూ నీరు పేదలకు ఎంతో ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా వచ్చే రూపాయలు వారికి ఎంతో గాను ఉపయోగపడతాయని తెలియజేశారు.మరి బాధితుల కొరకు ముఖ్యమంత్రి సహాయనిధి నుండి నిధులు స్థానిక ఎమ్మెల్యే కృషి తో ఇప్పియడం జరిగినది అని అన్నారు.మరి దొంతి భారత రాష్ట్ర సమితి పార్టీ తరపున ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షులు చిగుళ్లపల్లి శ్రీనివాస్ మాజీ ఎంపీటీసీ లక్ష్మి కుమార్ గ్రామపంచాయతీ వార్డు సభ్యులు. కొదస్ స్వామి , తుడుం రాములు , చాకలి దశరథ, మంగలి శ్రీనివాస్, సత్యనారాయణ, బ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# అమరవీరుల త్యాగాలకు నివాళి

▪ తారా కళాశాలలో షహీద్ దివస్ నిర్వహణ




**సంగారెడ్డి, మార్చి 23 (సిరిన్యూస్):** తారా ప్రభుత్వ కళాశాల, సంగారెడ్డిలో ఎన్ఎస్ఎస్ విభాగాలు మరియు జువాలజీ విభాగం ఆధ్వర్యంలో సోమవారం అమరవీరుల దినోత్సవం (షహీద్ దివస్) ఘనంగా నిర్వహించబడినట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ప్రవీణ తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భగత్ సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్ వంటి గొప్ప స్వాతంత్ర్య సమరయోధుల ధైర్యసాహసాలను, త్యాగాలను స్మరించుకుంటూ ప్రతి సంవత్సరం మార్చి 23న దేశవ్యాప్తంగా షహీద్ దివస్‌ను నిర్వహిస్తామని తెలిపారు. భారతమాత స్వాతంత్ర్యం కోసం వారు తమ ప్రాణాలను లెక్కచేయకుండా ఆంగ్లేయులకు వ్యతిరేకంగా పోరాడి అశవులు బాసినారని, అటువంటి మహనీయులు అందరికీ ఆదర్శప్రాయులని పేర్కొన్నారు. అమరవీరుల నిస్వార్థ సేవలు, ప్రాణత్యాగాల ఫలితంగానే మనకు స్వాతంత్ర్యం లభించిందని, నేడు మనం స్వేచ్ఛగా జీవించగలుగుతున్నామని అన్నారు. వారి ఆశయాలను సాకారం చేయడానికి నేటి యువత ఉన్నత లక్ష్యాలతో సామాజిక సేవ, దేశ సేవలో చురుకుగా పాల్గొనాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్స్ నిర్మల, డాక్టర్ జగదీశ్వర్, ఎన్ఎస్ఎస్ అధికారులు డాక్టర్ జగదీశ్వర్, డాక్టర్ సదయ కుమార్, డాక్టర్ వాణి, డాక్టర్ సిహెచ్ జోస్నా, అధ్యాపకులు మిథున్ కుమార్ రాథోడ్, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.




## వ్యవసాయ యాంత్రీకరణతో
# రైతుల ఆదాయం పెంపు

- జిల్లా కలెక్టర్ ప్రావీణ్య
- ఫార్మ్ మెకనైజేషన్, తేనెటీగల పెంపకం పథకాలపై సమీక్ష

**సంగారెడ్డి, మార్చి 23 (సిరిన్యూస్):** జిల్లాలో రైతుల ఆదాయం పెంపు, వ్యవసాయ ఉత్పాదకతలో గణనీయమైన వృద్ధి సాధించేందుకు ఫార్మ్ మెకనైజేషన్, వర్షాధార ప్రాంతాల అభివృద్ధి, తేనెటీగల పెంపకం పథకాలను సమర్థవంతంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ ప్రావీణ్య సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టర్ ఛాంబర్‌లో వ్యవసాయ, ఉద్యానవన, డీఆర్‌డీఏ శాఖల అధికారులతో జిల్లాలో అమలవుతున్న ఫార్మ్ మేకనైజేషన్, వర్షాదార ప్రాంతాల అభివృద్ధి, తేనెటీగల పెంపకం కార్యక్రమాల పురోగతిపై జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి కేటాయించిన ఫార్మ్ మెకనైజేషన్ లక్ష్యాలను వేగంగా సాధించాలని అధికారులకు సూచించారు. ఇప్పటివరకు సాధించిన పురోగతిని పరిశీలించి, యుటిలైజేషన్ సర్టిఫికెట్లు వెంటనే సమర్పించాలని ఆదేశించారు. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలకు అనుగుణంగా పురోగతి సాధించాలని, రైతులను యాంత్రీకరణ వైపు మరింతగా ప్రోత్సహించాలని సూచించారు.ఉద్యాన యాంత్రీకరణ పథకం ద్వారా మినీ ట్రాక్టర్లు, పవర్ వీడర్స్, పవర్ టిల్లర్స్, బ్రష్ కట్టర్స్, పవర్ స్ప్రేయర్స్ వంటి యంత్రాల కొనుగోలుకు ఆర్థిక సహాయం అందిస్తున్నామని, జిల్లాలో ఇప్పటివరకు 97 యూనిట్లు మంజూరైనట్లు తెలిపారు. వర్షాధార ప్రాంతాల అభివృద్ధి పథకం ద్వారా రైతుల ఆదాయం పెంపు, ఆహార భద్రత, వ్యవసాయ ఉత్పాదకత మెరుగుదల లక్ష్యంగా సమగ్ర వ్యవసాయ విధానాలను ప్రోత్సహిస్తున్నామని, ఈ పథకాల అమలులో వ్యవసాయ, ఉద్యానవన, డీఆర్‌డీఏ శాఖలు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ ఆదేశించారు.తేనెటీగల పెంపకం కార్యక్రమాన్ని మరింత విస్తరించాలని, ఎక్కువ మంది రైతులకు బీహైవ్ యూనిట్లు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అదేవిధంగా, కమర్షియల్ స్థాయిలో తేనెటీగల పెంపకం యూనిట్లు ఏర్పాటు చేసేందుకు ఆసక్తి ఉన్న స్వయం సహాయక సంఘాల మహిళలను ఇందిరా మహిళా శక్తి పథకం కింద ప్రోత్సహించాలని డీఆర్‌డీఏ అధికారులకు సూచించారు. ఈ సమీక్ష సమావేశంలో డిఆర్డిఏ ఏపీడి సూర్యరావు, ఉద్యానవన శాఖ అధికారి సోమేశ్వరరావు, జిల్లా వ్యవసాయ అధికారి శివప్రసాద్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ రామాచారి, తదితరులు పాల్గొన్నారు.

# ■ మౌలిక వసతుల పనులు వేగవంతం చేయాలి

- జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య




**సంగారెడ్డి, ఫిబ్రవరి 23(సిరిన్యూస్):** జిల్లాలోని అంగన్‌వాడీ కేంద్రాలు, ప్రభుత్వ పాఠశాలలు, సంగారెడ్డి, నారాయణఖేడ్ స్టేడియంలలో కొనసాగుతున్న మౌలిక వసతుల పనులను వేగంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో పంచాయతీ రాజ్ ఇంజినీరింగ్, యువజన సంక్షేమ, క్రీడాభివృద్ధి, విద్యాశాఖ, శిశు సంక్షేమ, విద్యుత్ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సంగారెడ్డి అంబేద్కర్ స్టేడియం, నారాయణఖేడ్ స్పోర్ట్స్ స్టేడియం రిపేరింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. సంగారెడ్డిలో నిర్మాణంలో ఉన్న స్విమ్మింగ్ పూల్ ప్రారంభానికి వెంటనే ఏర్పాట్లు చేయాలని పేర్కొన్నారు. అంగన్‌వాడీ కేంద్రాలకు విద్యుతీకరణ, చిన్నపాటి మరమ్మత్తులు వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. అలాగే ఈజీఎస్ నిధులతో గ్రామాల్లో చేపట్టిన సీసీ రోడ్లు, పాఠశాలల కాంపౌండ్ వాల్స్, పాఠశాలల్లో మౌలిక వసతుల ఏర్పాటును వేగవంతం చేయాలని తెలిపారు. కేటాయించిన బడ్జెట్‌ను వినియోగించి మార్చి 31లోగా పనులు పూర్తి చేయాలని స్పష్టం చేశారు. పూర్తయిన పనుల వివరాలను వెంటనే సమర్పించాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో డీడబ్ల్యూఓ లలిత కుమారి, సీపీఓ బాలశౌరి, స్పోర్ట్స్ అథారిటీ అధికారి అఖిలేష్ రెడ్డి, అదనపు డీఆర్‌డీఓ బాలరాజ్, డీఈఓ వెంకటేశ్వర్లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.